విలేకర్లతో మాట్లాడుతున్న ఎసిబి డిఎస్‌పి సాంబయ్య

మానుకోట ఆర్‌టిఎ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు

- పోలీసుల అదుపులో ఆరుగురు ఏజెంట్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహబూబాబాద్ జిల్లా ఆర్‌టిఎ కార్యాలయంలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు ఎసిబి డైరెక్టర్ సివి ఆనంద్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎసిబి డిఎస్‌పి సాంబయ్య తెలిపారు. మంగళవారం వరంగల్ నుంచి వచ్చిన ఆరుగురు ఎసిబి అధికారుల బృందం ఆకస్మికంగా ఆర్‌డిఎ కార్యాలయంను చుట్టు ముట్టి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు సోదాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్‌పి సాంబయ్య విలేకరులతో మాట్లాడారు. ఆర్‌టిఎ కార్యాలయంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ఏజెంట్లు, సిబ్బంది కుమ్మక్కై అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని, ఆ మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యాలయంలోకి తాము వచ్చిన సమయంలో ఆరుగురు ఏజెంట్లు లోపలికి వచ్చారని, వారి వద్ద దరఖాస్తులు, ఫిట్నెస్, లెర్నింగ్ సర్టిఫికెట్ దరఖాస్తులు ఉన్నాయన్నారు. ఆర్‌టిఎ కార్యాలయంలో ఏజెంట్ల వ్యవస్థ లేదని, మధ్య దళారులుగా మారిన కొద్దిమంది అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఆరుగురు ఏజెంట్లుగా ఉన్న వ్యక్తులను తమ ఆధీనంలోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి రూ.45000 లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్‌డిఎ కౌంటర్‌లోని క్లర్కులు, వాహన యజమానుల నుంచి డిడిల రూపంలోనే తీసుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్న డబ్బులకు ప్రభుత్వ రిజిస్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆర్‌టిఎ క్లర్కు వద్ద నిబంధనకు విరుద్ధంగా అధికంగా క్యాష్ ఉన్నట్టు తన దృష్టికి వచ్చిందని, దాంతో విచారణ చేపడుతున్నట్టు చెప్పారు. అలాగే డిటిఒ గౌస్ పాషా వ్యక్తిగత వాహన డ్రైవర్ సుబ్బారావు వద్ద రూ.16,500తో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్‌లకు సంబంధించిన దరఖాస్తులు, కొన్ని కాగితాలు, వాహనాల తాళాలు దొరికాయని, వాటిపైనా విచారణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మానుకోట ఆర్‌టిఎ కార్యాలయం అధికారులు సిబ్బంది స్థానికంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం నడుచుకోవడం లేదని, పూర్తి విచారణ కొనసాగించి తదుపరి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

బిఆర్‌ఎస్ నేతల సూచనలతో సెటిల్‌మెంట్లు

- కెటిఆర్, కెసిఆర్‌లను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశాం
- పోలీసు విచారణలో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్‌పి భుజంగరావు వెల్లడి

భుజంగరావు

తిరుపతన్న

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు ఇంటెలిజెన్స్ అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నల వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. తాజాగా వారు చెప్పిన వివరాలు రాజకీయవర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బిఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేకులు, కెసిఆర్, కెటిఆర్‌లపై విమర్శలు చేసే వారినే టార్గెట్ చేసి వారి ఫోన్లు ట్యాప్ చేసి దాడులు చేసినట్లు వారు సాక్ష్యాధారాలతో సహా దర్యాప్తు బృందానికి వివరించినట్టు విశ్వసనీయ సమాచారం. మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేసినట్లు భుజంగరావు అంగీకరించారు. బిజెపి, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేసి వారిని ఆర్థికంగా దెబ్బతీయాలనే లక్ష్యంతోనే పనిచేసినట్టు చెప్పారు. ఎస్ఒటి, టాస్క్‌ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు చెప్పారు. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, పలువురి జర్నలిస్టుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

విపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలు ట్రాక్ చేశారు. జిహెచ్‌ఎంసి ఎన్నికలతో పాటు మూడు ఉప ఎన్నికల సమయంలోనూ పెద్దాయన కెసిఆర్ చెప్పిన పని సమర్థవంతంగా నిర్వహించామని ఆయన దర్యాప్తు బృందానికి తెలిపారు. మునుగోడులో బిజెపి, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేసి ఆ సమాచారాన్ని బిఆర్‌ఎస్ నేతలకు చేరవేశారు. మళ్లీ బిఆర్‌ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామనీ, మాదాపూర్ ఎస్ఒటి పోలీసుల మద్దతుతో పలు ఆపరేషన్లు చేపట్టామని భుజంగరావు పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ నేతల సూచనలతో పలు సెటిల్‌మెంట్లు కూడా చేసినట్లు ఆయన అంగీకరించారు. కంపెనీలు, విఐపిలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశామనీ, రెండు ప్రయివేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించామన్నారు. బిఆర్‌ఎస్ నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లినట్లు చెప్పారు. రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావు ఎలక్ట్రోరల్ బాండ్లు కొనేలా చేశామన్నారు. కామారెడ్డి బిజెపి నేత వెంకటరమణారెడ్డి, రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డిపై నిఘా పెట్టామనీ, పేపర్ లీకేజీపై కెటిఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశామని భుజంగరావు చెప్పినట్లు తెలిసింది.

ఎస్ఐబి ఐజి ప్రభాకర్‌రావు, అదనపు ఎస్‌పి భుజంగరావు ఆదేశాలతోనే తాను దాడులకు పాల్పడినట్లు ఈ కేసులో మరో నిందితుడు అదనపు ఎస్‌పి తిరుపతన్న పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు సమాచారం. తెలంగాణలో జరిగిన మూడు ఉపఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లోనూ తిరుపతన్న బృందం కీలకంగా పనిచేసింది.

"బిఆర్‌ఎస్ పార్టీ ప్రత్యర్థుల డబ్బులు ఎక్కడ రవాణా అవుతుంటే అక్కడికి వెళ్లి పట్టుకున్నాం. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు డబ్బు చేరకుండా అడ్డుకట్ట వేశాం. దీని కోసం ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నాం. పోల్ -2023 పేరుతో ప్రత్యేక ఎన్నికల వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ప్రణీత్ కుమార్ ఇచ్చిన సమాచారంతోనే 15 ఆపరేషన్లు, మెరుపు దాడులు చేసి కాంగ్రెస్, బిజెపి సానుభూతిపరుల డబ్బులను సీజ్ చేశాం.

ప్రస్తుత మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డి మిత్రుడు గాలి అనిల్ కుమార్‌లకు చెందిన డబ్బులను స్వాధీనం చేసుకున్నాం. రాఘవ ఇన్‌ఫ్రా సంస్థకు చెందిన రూ.10.5 కోట్లు, ఎమ్మెల్యే వినోద్‌కు సంబంధించిన విశాఖ ఇండస్ట్రీస్ సంస్థకు చెందిన రూ.50.45 లక్షల నగదును స్వాధీనపరుచుకున్నాం. కామారెడ్డి ఉపఎన్నిక కోసం ప్రత్యేక బృందాన్ని నియమించుకున్నాం. రేవంత్ రెడ్డి సోదరుడు కొండల రెడ్డితో పాటు బిజెపి నేత వెంకట రమణారెడ్డిపై నిఘా పెట్టాం. మొత్తం 300 మంది సెల్‌ఫోన్‌లను ట్యాప్ చేశాం. తద్వారా సేకరించిన ఉన్నతాధికారులకు అందించాం. కొల్లూరులో రేవంత్‌రెడ్డి మిత్రుడు గాలి అనిల్‌కుమార్ నుంచి రూ.90 లక్షలు, కె.వినయ్‌రెడ్డి దగ్గర రూ.1.99 కోట్లు, రాజగోపాల్‌రెడ్డి అనుచరుల నుంచి రూ.3.50 కోట్లు, ఉత్తమ్ సహచరుడు గిరిధర్ నుంచి రూ.35 లక్షలు, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీరెడ్డి నుంచి రూ. 90 లక్షలు స్వాధీనం చేసుకున్నాం" అని తిరుపతన్న తన వాంగ్మూలంలో వెల్లడించినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు, ఎస్ఐ గోదరి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పెండ్యాల నాగరాజు (37) రెండేళ్లుగా నాలుగున్నర ఎకరాల్లో పత్తి, వరి సాగు చేస్తున్నారు. అయితే నాగరాజు తండ్రి పేరుపై పట్టా ఉండటంతో చేసేదేమీ లేక పంట సాగు కోసం రూ.ఐదు లక్షలు ప్రయివేటుగా అప్పు చేశారు. పంట దిగుబడి రాకపోవడం, ఇద్దరు కూతుళ్ల చదువులకు ఏం చేయాలనే మనస్తాపం తో మంగళవారం ఉదయం వ్యవసాయ బావి వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్
దేశానికే మచ్చ : ఎన్‌వి సుభాష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్‌ఎస్ కుంభకోణాలు,నేరాలోలతి పెద్దది ఫోన్ ట్యాపింగ్ అనీ, ఇది దేశానికే మాయని మచ్చ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ తెలిపారు. దేశ భద్రతకే ముప్పుకలిగించేలా,అనేకమంది వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా,కొందరి జీవితాలను రోడ్డునపడేసేలా చేసిన కెసిఆర్ అండ్ కో టీమ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులోని టిఆర్‌ఎస్ నేతలు, పోలీసు ఉన్నతాధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడే యత్నం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో ఫోన్‌ట్యాపింగ్‌లు, సెటిల్‌మెంట్లు ఈ కేసులో నిందితులుగా ఉన్న అధికారులే ఒప్పుకున్నా మాజీ సిఎం కెసిఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు.

చిన్నారుల బూచోళ్లు..

- కూపీ లాగితే డొంక కదిలింది
- పిల్లలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్
- ఢిల్లీ, పూణే, ముంబయి నగరాల నుంచి అక్రమ రవాణా
- తెలుగు రాష్ట్రాల్లో విక్రయాలు
- 16 మంది చిన్నారులను రక్షించిన మేడిపల్లి పోలీసులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపి తరుణ్‌జోషి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శిశువు విక్రయాన్ని భగ్నం చేసిన పోలీసులు.. ఆ ఘటన ద్వారా లోతైన దర్యాప్తు జరిపితే చిన్నారుల అక్రమ రవాణా అంతర్రాష్ట్ర ముఠా గుట్టు బయట పడింది. మొత్తం 16 మంది పిల్లలను రక్షించారు. ఢిల్లీ, పూణే, ముంబాయి నగరాల నుంచి చిన్నారులను అక్రమ రవాణా చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. ఈ ముఠాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల పీర్జాదీగూడలో ఆర్‌ఎంపి డాక్టర్ శోభారాణి ఓ శిశువును రూ.4.50 లక్షలకు విక్రయిస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే. ఈ సంఘటనతో కూపీ లాగితే డొంక కదిలింది. ఈ రాకెట్‌తో సంబంధమున్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిదిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి తరుణ్‌జోషి వివరాలు వెల్లడించారు. పీర్జాదీగూడలో ఆర్‌ఎంపి డాక్టర్‌గా చెలామణి అవుతున్న శోభారాణి, మేడిపల్లికి చెందిన హేమలత అలియాస్ స్వప్న, షేక్ సలీమాను పోలీసులు కొద్దిరోజుల కిందట అరెస్టు చేశారు. వారిని విచారిస్తే మరికొంత మంది పేర్లు వెలుగు చూశాయి. వీరిలో అనోజిగూడకు చెందిన బండారీ హరిహరా చెతన్, బండారీ పద్మ, విజయవాడకు చెందిన బాల్గం సరోజా, ముదావత్ శారధ, ముదావత్ రాజు, పఠాన్ ముంతాజ్, జగన్నాథం అనురాధ, యాట మమత ఒక ముఠాగా ఏర్పడ్డారు. ముఖ్యంగా ఈ ముఠా సంతానం లేని వారిని, కొత్తగా పెండ్లయిన వారితో పాటు పిల్లలు కావాల్సిన వారిని టార్గెట్ చేస్తుంది. వారికి కావాల్సిన చిన్నారులను ముందు గానే ఎంచుకుని ఢిల్లీ, పూణే, ముంబాయికి చెందిన కిరణ్, ప్రీతి, కన్నయ్య నుంచి ఈ ముఠా చిన్నారులను కొనుగోలు చేసి రైళ్లు, కార్లు, విమానాల్లో తరలిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4 లక్షల నుంచి రూ.5.50 లక్షల వరకు విక్రయిస్తున్నారు. మూడేళ్ల కాలంలో ఈ ముఠా ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసులు గుర్తించారు. వారి నుంచి 16 మంది చిన్నారులను రక్షించి శిశు సంక్షేమ శాఖకు అప్పగించారు. అందులో 23 రోజుల పాపతో పాటు రెండు నెలల నుంచి రెండేళ్ల వయస్సు పిల్లలున్నాయి. ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ముఠాకు సంబంధమున్న కిరణ్, ప్రీతి, కన్నయ్యతోపాటు మరికొంత మందిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఇతర రాష్ట్రాల్లో గాలిస్తున్నాయి. చట్టం ప్రకారం చిన్నారులను దత్తత తీసుకోవాలి కానీ.. అక్రమంగా చిన్నారులను కొనుగోలు చేసిన దంపతులు, ఇతరులు సైతం ఇబ్బందుల్లో పడ్డారని సిపి తెలిపారు. చిన్నారులను కొనుగోలు చేసిన వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిపి పివి పద్మజా, ఎసిపి చక్రపాణి, మేడిపల్లి ఎస్‌హెచ్ఒ ఆర్ కోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎ నర్సింగ రావు, ఎస్ అనిల్ కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేనిసుదర్శన్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాల మాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పంటల సాగుకు అప్పుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీసుకున్న అప్పులు తీర్చలేక ప్రభుత్వం రాయితీ చెల్లించకపోవడంతో బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. దాంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. విక్రయించిన పండిన పంటకు వచ్చిన డబ్బంతా వడ్డీలకే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సీజన్ ప్రారంభమైందని, వెంటనే నూతన రుణాలు మంజూరు చేయాలని కోరారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సకాలంలో రైతుబంధు, రైతు బీమా, పింఛన్లు, అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో సొంత ఇంటి నిర్మాణం పథకాన్ని అటకెక్కించారని, తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్రమంతా అర్హులైన పేదలను గుర్తించి, అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలమున్నవారికి ఇందిరమ్మ ఇంటి పథకం పేరుతో ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

DECCAN POLYPACKS LIMITED
Regd. Office : Plot No. A-40, Road No. 7, IDA Kukatpally, Hyderabad-37, Telangana, Ph : 040-23077224

EXTRACT OF THE AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER/YEAR ENDED 31st MARCH, 2024

Rs. in Lakhs except per share data

Sl. No.	Particulars	Quarter Ended 31.03.2024	Quarter Ended 31.03.2023	Year ended 31.03.2024	Year ended 31.03.2023
1.	Total income from operations	-	42.86	2.14	42.86
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	-2.61	34.30	-4.58	29.57
3.	Net Profit /(Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	-2.61	34.30	-4.58	29.57
4.	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and /or Extraordinary items)	-2.61	34.30	-4.58	29.57
5.	Total Comprehensive income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	-2.61	34.30	-4.58	29.57
6.	Equity share Capital	211.50	211.50	211.50	211.50
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	-
8.	Earnings Per Share(of Rs.10/-each) (for continuing and discontinued operations) 1. Basic : 2. Diluted :	-0.12 -0.12	1.62 1.62	-0.02 -0.02	1.40 1.40

Notes:
1. The above financial results are in compliance with Companies (Indian Accounting Standards) Rules 2015 as amended and read with SEBI Circular CIR/CFD/FAC/62/2016 dated 05 July, 2016
2. These results were review by the Audit committee and approved by the Board of Directors in their meeting held on 28th May, 2024
3. As the Company has suspended it's manufacturing operations and has sold of its land, buildings and manufacturing facilities and in the absence of final action plan / affairs and operations of the Company, The financial statement of the Company have not been prepared on a going concern basis. These financial statements/results have been prepared on a realisable value basis.
4. The previous financial period figures have been regrouped / re-arranged/re-stated wherever considered necessary.

For Deccan Polypacks Limited
D V PRUDVI RAJU
Wholetime Director
DIN : 03024648

Place : Hyderabad
Date : 28.05.2024

ఉపాధిపై 'కేంద్రం' ఉక్కుపాదం

- కేంద్ర నిర్ణయంతో రాష్ట్రంలో ఏడాదికి రూ.2 వేల కోట్ల నష్టం
- ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌తో అలవెన్స్‌ల ఎగవేత
- రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలకు సాఫ్ట్ వేర్ అడ్డంకి
- తట్ట, గడ్డపార, తాగునీరు బిల్లులకు దిక్కులేదు
- ఆందోళనలో ఉపాధి కార్మికులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై కేంద్రం ఉక్కుపాదం మోపుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కార్మికుల నోటికాడి బుక్కను లాక్కునేలా ఉన్నాయి. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి వేసవి కాలంలో కార్మికులకు వేసవి భత్యం కింద కూలి డబ్బులకు అదనంగా 20 నుంచి 30 శాతం బోనస్ ఇచ్చేది. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన ఎన్ఐసి (నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్) సాఫ్ట్‌వేర్‌తో అలవెన్స్‌లకు చెక్ పడింది. కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే తట్ట, గడ్డపార డబ్బులకూ అవకాశం లేకుండా చేయడంతో ఉపాధి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన వేతనంలో సగం డబ్బులు తట్ట, గడ్డపార, తాగు నీటి ఖర్చులకే వెళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని కార్మికులకు అలవెన్స్‌లు కల్పించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు 2005లో నాటి యుపిఎ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం కింద ప్రతి కుటుంబానికీ ఏడాదిలో వంద రోజులు పని దినాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డులు 1.5 కోట్ల కుటుంబాలు కలిగి ఉన్నాయి. ఇందులో సుమారు 60 నుంచి 70 లక్షల మంది రెగ్యులర్‌గా పనికి వెళ్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3,47,241 జాబ్ కార్డులు ఉండగా ఇందులో 6,49,675 మంది కార్మికులు ఉన్నారు. ఇందులో రెగ్యులర్‌గా రెండు లక్ష మంది కార్మికులు ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ సంఖ్య రెండింతలు ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే ఉపాధి హామీపై కేంద్రం పెడుతున్న అంక్షలు కార్మికులకు ఇబ్బందులను కల్గిస్తున్నాయి.

రూ.2 వేల కోట్ల వేసవి భత్యం ఎగవేత..

ఉపాధి హామీ చట్టం ప్రారంభం నుంచి వేసవి భత్యం పేరుతో ప్రతి ఏడాదీ ఫిబ్రవరి నుంచి జూన్ వరకు చేసిన పనికి అదనంగా బోనస్ ఇచ్చేది. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి 25 శాతం, ఏప్రిల్, మేలో 30 శాతం, జూన్‌లో 25 శాతం సమ్మర్ అలవెన్స్‌లు ఇచ్చేది. కానీ కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్‌లో ఐఎన్‌సి సాఫ్ట్‌వేర్ తీసుకువచ్చింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి అలవెన్స్ కాలం లేకుండా డిజైన్ చేసింది. దాంతో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకూ డబ్బులు అందడం లేదు. ఒక నెలలో ఒక కుటుంబానికి 14 రోజుల పనిదినాలు కల్పిస్తోంది. అయితే ఎక్కువగా ఉపాధి హామీ పనుల కల్పన జనవరి నుంచి జూన్ వరకు ఉంటుంది. జనవరి, ఫిబ్రవరిలో వ్యవసాయ పనులు పూర్తికాగానే ఉపాధి పనులకు కార్మికులు హాజరవుతుంటారు. నెలలో ఒక కుటుంబం సమ్మర్ అలవెన్స్ రూ. 420 కాగా.. ఆరు నెలలకు గాను రూ. 2520 అవుతుంది. ఒక కుటుంబం ఏడాదికి సుమారు రూ. 2,520 నష్టపోతుంది. ఈ లెక్కన ఉమ్మడి రంగారెడ్డిలో రెగ్యులర్‌గా పనులకు హాజరవుతున్న సుమారు మూడు లక్షల మంది కార్మికులకు గాను సుమారు రూ. 75 కోట్లా 60 లక్షలు నష్టపోతున్నారు. రాష్ట్రమంతటా హాజరవుతున్న 60 లక్షల మంది కార్మికులకు గాను సుమారు రూ. రెండు వేల కోట్ల వరకు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, కార్మికులకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

అలవెన్స్‌లకు అవకాశం లేదు - శ్రీలత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

కేంద్రం తీసుకొచ్చిన సాఫ్ట్‌వేర్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అలవెన్స్‌లకూ అవకాశం లేకుండా పోయింది. ఐఎన్‌సీ సాఫ్ట్‌వేర్‌లో అటెండెన్స్, పని కొలతల వివరాలు తప్ప మరొకటి ఎంటర్ చేయడానికి అవకాశం లేదు. తట్ట, గడ్డపారకు డబ్బులకు అవకాశం లేదు.

కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
జగన్, వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఆనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి. కొత్త సాఫ్ట్‌వేర్ పేరుతో కార్మికులను దగా చేస్తున్నారు. రెండు పూటల అటెండెన్స్ తీసుకుంటున్నారు. పని భారం పెంచారు. కానీ ఇచ్చే అలవెన్స్‌లో కోతలు పెట్టారు. కార్మికులకు కూలి గిట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, రావాల్సిన డబ్బులు చెల్లించాలి.

సబ్సిడీ విత్తనాల కోసం రైతుల కుస్తీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలను అందిస్తున్నారన్న సమాచారంతో రైతులు ఉదయమే భారీగా చేరుకున్నారు. విత్తనాల రసీదుల కోసం రైతుల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు కార్యాలయం వద్దకు చేరుకుని రైతులను లైన్‌లో ఉంచారు. ఒక్కో రైతుకు బస్తా జీలుగ, జనుము మాత్రమే ఇవ్వడంతో అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. పది ఎకరాల భూమి ఉన్నా ఒకే బస్తా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో పారదర్శక ఏదీ : బిజెవైఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో అవకతవకలు జరుగకుండా చూడాలని, డొనేషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై భారాలు మోపుతున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో బిజెవైఎం నేతలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి వినతిపత్రం అందజేశారు. స్పాట అడ్మిషన్లు, విద్యార్థులు స్లైడింగ్ పద్ధతిలో గ్రూపులు మార్చుకునే ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని కోరారు. విశ్వవిద్యాలయాల విసిల నియామకం న్యాయబద్ధంగా, అర్హత కలిగే వారికి అందేలా చూడాలని విన్నవించారు. విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమనీ, సిఎం, మంత్రులను రోడ్లను అడ్డుకుంటామని పాల్గొన్నారు.

PRAJAY
Prajay Engineers Syndicate Ltd.
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566, Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

STATEMENT OF STANDALONE AND CONSOLIDATED AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2024

(Rs. in Lakhs)

S. No.	Particulars	Standalone			Consolidated		
		3 Months ended 31.03.2024	Corresponding 3 Months ended 31.03.2023	Year to date figures for the current year ended 31.03.2024	3 Months ended 31.03.2024	For the year ended 31.03.2024	For the Year ended 31.03.2023
		Audited	Audited	Audited	Audited	Audited	Audited
1.	Total Income from Operations	584.67	1,157.99	2,496.00	2,637.28	5746.04	2,982.78
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(2019.63)	85.77	(3094.23)	(2396.99)	(3926.48)	(912.51)
3.	Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	(2019.63)	85.77	(3094.23)	(2396.99)	(3926.48)	(912.51)
4.	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(2034.43)	79.29	(3152.07)	(2412.01)	(3985.20)	(942.31)
5.	Total Comprehensive income for the period [Comprising profit / (loss) for the period (after tax) and other Comprehensive income after tax)]	(2033.09)	(78.58)	(3149.07)	(2410.67)	(3982.20)	(941.96)
6.	Paid up equity Share Capital (face value of Rs. 10/- each)	6993.58	6993.58	6993.58	6993.58	6993.58	6993.58
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of	----	-----	45,786.10	---------	44,667.54	48,649.74
8.	Earnings Per Share (of Rs. 10/- each) for continuing and discontinued operation 1. Basic (Rs.) 2. Diluted (Rs.)	(2.91) (2.91)	0.12 0.12	(4.50) (4.50)	(3.45) (3.45)	(5.69) (5.69)	(1.35) (1.35)

Notes: The above is the an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the said Results are available on the Stock Exchanes websites at www.bseindia.com, www.nseindia.com, and also on the Company's website www.prajayengineers.com. The above financials have been reveiwed and recommended by the Audit Committe and ahve been approved and taken on record by the Board of Directors at its meeting held on 28-05-2024.

For Prajay Engineers Syndicate Limited

Sd/-
D. Vijaysen Reddy
(Chairman and Managing Director)
DIN:00291185

Place: Hyderabad
Date: 28.05 2024

నిబంధనల ప్రకారమే బీర్ల కంపెనీకి అనుమతి

- అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మద్యం సరఫరా చేసేందుకు నిబంధలన మేరకే సోమ్ డిస్టిలరీ కంపెనీకి అనుమతిచ్చామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో హోల్‌సేల్ మద్యం సరఫరా, కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందనీ, డిమాండ్, సప్లయ్‌ను బట్టి కొత్త కంపెనీలకు అనుమతులు మంజూరు చేస్తున్నదని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా సోమ్ డిస్టిలరీస్ తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఎక్సైజ్ పాలసీ ప్రకారమే బెవరేజ్ కార్పోరేషన్ సామ్ డిస్టిలరీస్‌తో పాటు ఇతర కంపెనీలకు అనుమతులిచ్చారని తెలిపారు. ఎక్కడ కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సైతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా 2020 నుంచి వరుసగా అనేక కొత్త కంపెనీలకు అనుమతిచ్చిందని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందనీ, ఇలాంటి అసంబద్ధమైన ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు.

పెత్తందార్ల చేతిలో కీలుబొమ్మ

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఎమ్మెల్యే నాగరాజు ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెత్తందార్ల చేతిలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కీలు బొమ్మగా మారిపోయారని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనుగు ఎక్కి ప్రగతిభవన్‌కు పోదామన్న మాటలు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆయన స్వేరోస్‌ను స్థాపించి దొంగలను పోషించారని ఆరోపించారు. ఆయన మోసం పూరిత మాటలను దళితులు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. 'అంతర్జాతీయ స్థాయిలో కీరవాణి గొప్ప సంగీత దర్శకుడు. ఆయన్ను విమర్శించే స్థాయి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు చీల్చేందుకే ఆయన బీఎస్పీలో చేరాడు' అని విమర్శించారు.

గువ్వల బాలరాజు ప్రోద్బలంతోనే నా ఫోన్ ట్యాపింగ్

- అచ్చంపేట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రోద్బలంతో నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అచ్చంపేట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఇదే అంశంపై ఆయనపై చర్యలు తీసుకోవాలని డిజిపి, ఐజిపికి ఫిర్యాదు చేశారు. మాజీ సిఎం కెసిఆర్, కెటిఆర్ డైరెక్షన్‌లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌కు వాడాల్సిన ట్యాపింగ్, సోషల్ ఎలిమెంట్స్‌కు వాడారని విమర్శించారు. వెంటనే విచారణ చేసి దోషులను శిక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానన్నారు.

ప్రభాకర్‌రావుకు ప్రాణహాని

- ఇండియాకు రాకుండా బిఆర్ఎస్ నేతలే అడ్డుకున్నారు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ఇంటెలిజెన్సీ చీఫ్ ప్రభాకర్‌రావుకు ప్రాణహాని ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఆయన అమెరికా నుంచి ఇండియాకు రాకుండా బిఆర్ఎస్ నాయకులే అడ్డుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభాకర్‌రావు ఇండియాకు వచ్చి ఫోన్ ట్యాపింగ్ వెనుక ఎవరి హస్తం ఉందో చెపితే ఆ కేసులో పురోగతి ఉంటుందన్నారు.విదేశాల నుంచి ఎక్విప్‌మెంట్ దిగుమతి చేసుకున్నారనీ, దీనికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీలే పెట్టుబడి పెట్టారని ఆరోపించారు. కెసిఆర్ సొంత ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేయించారని విమర్శించారు. యాభై ఏళ్లపాటు అధికారంలో ఉండాలనే లక్ష్యంతో ఫోన్ ట్యాపింగ్‌కు ఒడిగట్టారని ఆరోపించారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తన హక్కులకు భంగం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో డిజిపికి తానే మొదటి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

రోగి వృషణాల్లో అరుదైన కణితి

- ఎఐఎన్‌యులో సంక్లిష్టమైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - హైదరాబాద్

ఒక యువకుడి వృషణాల్లో అత్యంత అరుదైన, పెద్ద డంబెల్ ఆకారంలోని కణితిని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఎఐఎన్‌యు) వైద్యులు విజయవంతంగా తొలగించారు. అప్పటికే ఈ రోగి కిడ్నీమార్పిడి చేయించుకుని, ఇమ్యునోసప్రెసెంట్ మందులు ఎక్కువ మోతాదులో వాడుతుండడంతో శస్త్రచికిత్స బాగా సంక్లిష్టంగా మారిందని ఆ హాస్పిటల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ శస్త్ర చికిత్స కన్సల్టెంట్ యూరో ఆంకాలజిస్టు డాక్టర్ రాజేష్ కుమార్ రెడ్డి అడపాల నేతృత్వంలో డాక్టర్ దినేష్ సహకారంతో శస్త్రచికిత్స చేశారని పేర్కొంది. "కడపకు చెందిన 39 ఏళ్ల వయసున్న వ్యక్తికి ఏడాది క్రితం మూత్రపిండాలు పూర్తిగా విఫలం కావడంతో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఇటీవల అతడికి ఎడమవైపు వృషణం వాపు వచ్చింది. అతడి ఎడమ వృషణం నుంచి బొడ్డు మీదుగా ఉదరభాగం వరకు పెద్ద కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అతడి బీటా హెచ్‌సిజి సాధారణ స్థాయి కంటే 20 రెట్లు ఎక్కువగా ఉంది.

విత్తనాల కోసం బారులు

- స్వల్ప తోపులాట.. పోలీసుల బందోబస్తు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖరీఫ్ వర్షాలు ముందుగా మొదలవడంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో విత్తనాల కోసం పట్టణాలకు పరిగెడుతున్నారు. పొద్దుపొద్దున్నే మండల కేంద్రాలకు చేరుకుని దుకాణాల ఎదుట లైన్ కడుతున్నారు. అయితే, కొన్ని రకాల విత్తనాలకు ఎక్కువ డిమాండ్ ఉండడం.. రైతులందరూ అవే కావాలంటున్నందున అందరికీ ఒకే రోజు విత్తనాలు అందకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. మంగళవారం ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాల్లో పత్తి, జీలుగు విత్తనాల కోసం రైతులు దుకాణాల ఎదుట పెద్దఎత్తున బారులు తీరారు.

ఆదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా పత్తి పంటనే ఎక్కువగా వేస్తారు. అయితే, రాశీ-659 రకానికి ఇక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంది. దాని కోసం రైతులు ఉదయం నుంచి విత్తన దుకాణాల ముందు క్యూ కడుతున్నారు. మంగళవారం ఆయా షాపుల ఎదుట రైతులు పెద్ద సంఖ్యలో లైన్లలో నిల్చోవడంతో కొంత తోపులాట జరిగింది. బందోబస్తులో ఉన్న పోలీసులు వారికి సర్దిచెప్పి ఎలాంటి ఘటనలూ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఒక్కో రైతుకు రెండు బ్యాగులే ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ అధికారులు అక్కడి చేరుకొని వారిని సముదాయించి త్వరలోనే పూర్తి స్థాయిలో విత్తనాలు అందించేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంటనే ఎక్కువ సాగు చేస్తారని తెలిపారు. కావాల్సిన విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉదయం ఐదు గంటల నుంచి క్యూలో నిల్చొని ఉంటే రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇబ్బందులను దృష్ట్యా డిమాండ్ ఉన్న రాశీ 659ను అందుబాటులో ఉంచాలని కోరారు.

సిద్దిపేట జిల్లాలో విత్తనాల కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

అందుబాటులో విత్తనాలు.. ఆందోళన చెందొద్దు : జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పత్తి విత్తనాలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని.. రైతులెవరూ ఆందోళన చెందొద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. ఒకే రకాన్ని రైతులు అడగడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పది లక్షల ప్యాకెట్లు అవసరమని అంచనా వేశామని, ప్రస్తుతం ఎనిమిది లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్లు జిల్లాకు వచ్చాయన్నారు. రాశీ రకం విత్తనాలు మంగళవారం 13 వేల ప్యాకెట్లు వచ్చాయన్నారు. రైతులందరికీ అందించాలన్న ఉద్దేశంతో 60 దుకాణాల్లో ఒక్కొక్క రైతుకు రెండు ప్యాకెట్ల చొప్పున ఇస్తున్నామని తెలిపారు. జూన్ మొదటి వారంలో మరిన్ని ప్యాకెట్లు తీసుకొస్తామన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దని, అందరికీ విత్తనాలు పంపిణీ చేస్తామని చెప్పారు. అదే విధంగా, మార్కెట్లో 55 కంపెనీలకు సంబంధించి 125 రకాల పత్తి విత్తనాలు లభ్యమవుతున్నాయని, వాటినీ కొనుగోలు చేయాలని సూచించారు.

సిద్దిపేట జిల్లాలో జీలుగు విత్తనాల కోసం రైతుల పడిగాపులు

జీలుగు విత్తనాల కోసం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఎండను సైతం లెక్కచేయకుండా వరుసలో బారులు తీరారు. కొందరు రైతులు మండే ఎండలో నిలబడలేక నానా ఇబ్బందులు పడ్డారు. ఈ కేంద్రం నుంచి ఒక్కో పాస్ పుస్తకానికి 30 కిలోల జీలుగు విత్తనాల బస్తాలను 80 మంది రైతులకు మాత్రమే విక్రయించారు. మిగిలిన 120 మంది నిరాశతో వెనుతిరిగారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జీలుగు విత్తనాల కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

దొంగ కాలేజీలు నడుపుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

- టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

దొంగ కాలేజీలు నడుపుతున్న బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వరరెడ్డి...ఆ బాగోతాల నుంచి తప్పించుకునేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ విమర్శించారు. విద్యార్థుల ఉపకార వేతనాలు కూడా నొక్కిన ఏలేటి నీతులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియాలో పాపులర్ అయ్యేందుకు పది రోజులుగా ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రిపై, మంత్రి ఉత్తమ్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. నిత్యం మీడియాలో ఉండడం కోసం అసత్య ఆరోపణలు చేస్తూ ఏలేటి నీచమైన కుట్రకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి రూ. 400 కోట్లు, రెండో రోజు రూ 800 కోట్లు, మరుసటి రోజు రూ.1000 కోట్ల అవినీతి అంటూ చిల్లర ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి పెద్దల దృష్టిలో పడేందుకు కాంగ్రెస్‌పై నీచంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రైతుల నుంచి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న మంత్రిపై అసత్య ప్రకటనలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

మహ్మద్ సలావుద్దీన్ సస్పెండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌లోని స్టేట్ హెల్త్ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ సలావుద్దీన్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజాఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ బి రవీందర్ నాయక్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. సలావుద్దీన్ గతంలో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనపై లైంగిక వేధింపులకు సంబంధించిన అభియోగాలు వచ్చాయి. నిజామాబాద్ కు చెందిన ఒక స్టాఫ్ నర్సు ఆరోపణలు చేయగా, అంతకు ముందు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఐపిసి 306 కింద కేసు నమోదై ఉన్నది.

ఈ నేపథ్యంలో ప్రజారోగ్య కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ప్రివెన్షన్, ప్రొహిబిషన్, రిడ్రెస్సల్ ఉమెన్ ఎట్ వర్కింగ్ ప్లేస్) అభియోగాలను పరిశీలించి, అతనిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించింది. ఆ మేరకు సలావుద్దీన్‌పై సస్పెండ్ వేటు పడింది.

ప్రభుత్వానికి ధన్యవాదాలు : కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్

మహ్మద్ సలావుద్దీన్‌పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా పరిగణించి విచారణ జరిపి సస్పెండ్ చేసినందుకు ప్రభుత్వానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భరత్ సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ చంద్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, ఐసిసి ప్రిసైడింగ్ ఆఫీసర్ పుష్పకు కృతజ్ఞతలు తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి సందర్భంగా పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాళోజీ హాల్‌లో జరిగిన "బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు జిల్లాలో పరిశోధన రంగంలో విశేష కృషి చేసిన సురవరం తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యుడని కొనియాడారు. ఎంతో విలువైన సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో వనపర్తి జిల్లా నుంచి మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైన సురవరం పరిశోధన రంగంలో ఎంతో కృషి చేశారన్నారు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ఆయనకు గొప్ప పేరు తీసుకొచ్చిందని చెప్పారు. ఆయన పరిశోధన నేటి తరానికి అత్యంత ఆవశ్యకమన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సురవరం సాహిత్యాన్ని అందరూ చదవాలని సూచించారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సురవరం ఒకపక్క పరిశోధన రంగంలో కృషి చేస్తూనే మరోపక్క సృజనాత్మక రంగంలో అపూర్వమైన రచనలు చేశారన్నారు. ముఖ్యంగా మహిళా చైతన్యం గురించి అనేక రచనలు చేశారన్నారు. గోల్కొండ పత్రిక సంపాదకుడిగా సమాజాన్ని చైతన్యవంతం చేశారన్నారు. ప్రముఖ న్యాయవాది వి మనోహర్ రెడ్డి, గ్రంథ సంపాదకులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి, సంస్థ అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, డాక్టర్ జి చిన్నారెడ్డికి పాలమూరు కవులు, రచయితల పక్షాన ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి చైర్మన్ బాద్మి శివకుమార్, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ యువనేత ఎపి మిథున్ రెడ్డి, లుంబిని పాఠశాల డైరెక్టర్ కె లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణ చేస్తున్న వక్తలు

మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తామని తప్పుడు ప్రకటనలు

- స్టోన్ క్రష్ సిరప్ స్వాధీనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తామంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు దాడులు చేసి నకిలీ మందులను స్వాధీనం చేసుకోగా, తాజాగా ఆయుర్వేద మందు స్టోన్ క్రష్ సిరప్‌ను సీజ్ చేశారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్ మెంట్) యాక్ట్, 1954ను ఉల్లంఘిస్తూ ఇలాంటి ప్రకటనలతో లేబుల్స్ పెట్టకూడదని అధికారులు పదే పదే హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామంలో ఒక మెడికల్ షాపులో మూత్రపిండాలకు చికిత్స పేరుతో అమ్ముతున్న స్టోన్ క్రష్ సిరప్ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సిరప్‌ను మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇండోర్ గాంధీనగర్ పరసరాం మార్గ్‌కు చెందిన ఫార్మా రీసెర్చ్ ల్యాబ్ దీనిని తయారు చేస్తున్నది. దీనిపై పూర్తి స్థాయిలో విచారించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ విబి కమలాసన్ రెడ్డి తెలిపారు.

ఘనంగా జిఎన్ఐటిఎస్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

ప్రజాశక్తి - హైదరాబాద్

జి నారాయణమ్మ ఇన్స్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జిఎన్ఐటిఎస్)లో బిటెక్, బిటెక్ మైనర్ డిగ్రీ, ఎంటెక్ బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకను ఘనంగా నిర్వహించినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. 2020-24 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులతో సికింద్రాబాద్ లోని ఇంపెరియల్ గార్డెన్స్‌లో దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఈ కార్యక్రమానికి నలంద విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సునైనా సింగ్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రీ అతిథులుగా హాజరయ్యారని తెలిపింది. జిఎన్ఐటిఎస్ ఛైర్మన్ జి శ్రీవిద్యారెడ్డి, విద్యార్థులు, వారి కుటుంబాలను స్వాగతించారు. ఈ కార్యక్రమానికి 900 మంది డిగ్రీ హోల్డర్లు, 3000 మందికి పైగా తల్లిదండ్రులు హాజరయ్యారని పేర్కొంది.

పోలీసుల అదుపులో నిందుతులు

నకిలీ పత్రాలతో ఫేక్ రిజిస్ట్రేషన్

- రిజిస్ట్రార్‌తో సహా తొమ్మిది మంది అరెస్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కోట్ల రూపాయల విలువైన సుమారు వెయ్యి గజాల భూమికి సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించి రిజిస్ట్రార్‌తో కుమ్మక్కై రిజిస్ట్రేషన్ చేసిన ఘటనలో ఇది వరకే నలుగురిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సబ్ రిజిస్ట్రార్‌తో కలిసి మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కూచారం శివారులోని 225, 226 సర్వే నంబర్‌లోని వెయ్యి గజాల స్థలంపై కన్నేసిన హైదరాబాద్‌కు చెందిన మల్లవరపు అరుణ్‌కుమార్.. మరో ఎనిమిది మందితో కలిసి ఆ స్థలంపై నకిలీ పత్రాలను సృష్టించారు.

అనంతరం ఆ స్థలాన్ని హైదరాబాద్‌లోని మోతీనగర్‌కు చెందిన సురవజ్జుల సత్యనారాయణమూర్తి, స్వాతి దంపతులకు విక్రయించారు. కాగా, ఆ భూమి అసలు యజమాని దుర్గా అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ అయి ఉన్నది. దాంతో నిందితులు హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన లక్ష్మి అనే మహిళకు డబ్బులు ఎరచూపి లక్ష్మి ఆధార్ కార్డును దుర్గగా మార్ఫింగ్ చేసి సత్యనారాయణ దంపతులకు లక్ష్మి చేత రిజిస్ట్రేషన్ చేయించారు. సత్యనారాయణమూర్తి లింక్ డాక్యుమెంట్ కోసం ఆరా తీయగా అమ్మిన వ్యక్తులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో తాను కొనుగోలు చేసిన ప్లాట్ దగ్గరకు వెళ్లగా ఆ స్థలంలో వేరే వ్యక్తుల పేరుతో బోర్డు ఉండటంతో అసలు విషయం బయటపడింది. దాంతో మోసపోయినట్టు గ్రహించిన సత్యనారాయణ గత నెలలో మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. విచారణ చేపట్టిన పోలీసులు గతంలోనే నలుగురిని అరెస్టు చేయగా మంగళవారం మరో ఐదుగురు నిందితులైన పిట్ల సాయికుమార్, వేముల ప్రభాకర్, నంగునూరి లక్ష్మి, డాక్యుమెంట్ రైటర్ కుమ్మరి బాలకృష్ణ, తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ సనత్ నగర్ రమణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

ప్రతి రోజు 51 వేల మందికి ఉచిత ఆహారం

- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వెల్లడి

ఆకలి రహిత ప్రపంచం కోసం విశేష కృషి చేస్తున్నట్లు ప్రముఖ అభరణాల రిటైల్ విక్రయ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వెల్లడించింది. తమ కార్పొరేట్ సామాజిక సేవ (సిఎస్ఆర్)లో భాగంగా ప్రస్తుతం ప్రతి రోజు 31 వేల అహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామని ఆ సంస్థ రిటైల్ హెడ్ సిరాజ్ పికె తెలిపారు. మే 28న ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇకపై ఈ సంఖ్యను 51,000 ప్యాకెట్లకు పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం 16 రాష్ట్రాల్లోని 37 నగరాల్లో ఈ కార్యక్రమం సాగుతుందని, ఇకపై 70 నగరాలకు విస్తరిస్తున్నామన్నారు. కొత్త సెంటర్ల ఏర్పాటుతో ఈ ఏడాది 1.8 కోట్ల మందికి అహారం అందించనున్నామన్నారు. దీన్ని 2025 నాటికి 3.3 కోట్ల మందికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సిఎస్ఆర్ కోసం తమ గ్రూప్ రూ.246 కోట్లు కేటాయించిందన్నారు. అదే విధంగా పేద, అనాథ వృద్ధ మహిళలను గుర్తించి వారికి వసతి, ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఇప్పటికే గ్రాండ్ మా హోమ్ ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. మలబార్ గోల్డ్ ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడాన్ని డిఐజి గజరావు భూపాల్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పిఎ, మలబార్ గోల్డ్ జోనల్ హెడ్ షారీజ్ కె పాల్గొన్నారు.

గురుకులాల్లో అన్నీ సమస్యలే..

- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం
- రోగాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు
- బడ్జెట్ విడుదలలో సర్కారు నిర్లక్ష్యం
- ఈ ఏడాదైనా పరిష్కారం అయ్యేనా?
- విద్యార్థుల్లో ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పేదోళ్ల పిల్లలే పెద్ద ఎత్తున చదువుకుంటున్నారు. వారి సంక్షేమం, విద్యాభివృద్ధికి గురుకులాలు ఎంతగానో తోడ్పాటునందిస్తున్నాయని ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. కానీ.. వాటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు తగిన రీతిలో ఆసక్తి కనపర్చటం లేదు. 'నాసి రకం ఆహారంతో విద్యార్థులకు అనారోగ్యం', 'గురుకులం..రోగాల కలకలం', ' గురుకుల విద్యార్థులకు అస్వస్థత', 'బాత్రూంలు లేక అవస్థలు', 'తిరగని ఫ్యాన్లు.. నీళు రాని నళ్లాలు' ఇత్యాది శీర్శికలతో బ్యానరు వార్తలు రాష్ట్రంలోని ఏదో ఒక గురుకులం నుంచి అచ్చవుతున్న తీరు సాధారణంగా మారింది.

కొత్త సర్కారు..సమస్యలు తీర్చేనా?

కొత్త సర్కారు కొలువుదీరింది. ఈ ప్రభుత్వమైనా గురుకులాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు పూనుకుంటుందా? పాత సర్కార్ తోవలోనే పయనిస్తుందా? అనే చర్చ విద్యార్థుల్లో సాగుతోంది. నాసిరకం భోజనంతో విద్యార్థులు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. చలి వణికిస్తున్న తరుణంలోనూ చన్నీటి స్నానాలే చేయాల్సి వస్తోంది. అరకొర సౌకర్యాలతో విద్యార్థులు జబ్బుల బారిన పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణ సరిగా లేకపోవడంతో పాటు పూర్తి స్థాయిలో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

పేరుకుపోయిన బకాయిలు..విడుదలలో నిర్లక్ష్యం

సంక్షేమ హాస్టళ్ల మౌలిక వసతులకోసం విడుదల చేయాల్సిన బడ్జెట్‌ను ప్రభుత్వం సకాలంలో రిలీజు చేయటం లేదు. దీంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. సంక్షేమ హాస్టళ్ల నిర్వాహణ కోసం గడిచిన విద్యాసంవత్సరంలో సుమారు రూ. 5,480కోట్లు, ఒక్క గురుకులాలకే రూ.35కోట్లకు పైగా బకాయిలున్నాయని తెలుస్తున్నది. నిత్యావసర ధరలు పెరుగుతున్నాయి. అందుకనుగుణంగా మెనూ చార్జీలు పెరగటం లేదు. మరో పక్క అద్దె భవనాల్లో హాస్టళ్ల నిర్వాహణ కొసాగుతోంది. సరైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వీటిని పరిష్కరించాల్సింది సర్కారే.. కానీ కేటాయించిన బడ్జెట్‌ను విడుదల చేయటంలో నిర్లక్ష్యమే కొనసాగుతోంది.

ఆహారం సరిగా లేక..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, గురుకుల హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో ఆందోళన ఉంది. సీజనల్ వ్యాధులతో విద్యార్థులు భయంభయంగా ఉంటున్నారు. నెలల తరబడి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆహార నాణ్యతపై ప్రభావం పడుతోంది. ఫలితంగా సాయంత్రం స్నాక్స్, అరటిపండ్లు, గుడ్లు, చికెన్ అందించాల్సిన దానికంటే తక్కువగా అందిస్తున్నారు. గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామనే ఉత్తిమాటలు కట్టిపెట్టి, వారికి తగినవిధంగా మెనూను కేటాయించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.